19వ వసంతంలోకి

చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 27 మార్చి 2025 పేజీలు : 8

## ప్రయాణికుల సురక్షిత ప్రయాణం,భద్రత కోసం మై ఆటో ఇస్ సేఫ్



చురకలు ప్రతినిధి, మెట్ పల్లి, మార్చి 26: మహిళలు, వృద్ధులు, ప్రయాణికులు సురక్షిత ప్రయాణం, భద్రత కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన మై ఆటో ఇస్ సేఫ్ అనే కార్యక్రమాన్ని మెట్ పల్లి పట్టణంలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ మహిళలు, వృద్ధులు, ప్రయాణికుల సురక్షిత, భద్రత కొరకు మై ఆటో సేఫ్ కార్యక్రమాన్ని ప్రారంభిం చడం సంతోషంగా ఉందన్నారు. జగిత్యాల జిల్లాలో 4000 లకు పైగా ఆటోలు ఉన్నాయని ఇప్పటి వరకు 2500 లకు పైగా ఆటోలకు క్యూఆర్ కోడ్ తో అనుసంధానం చేయడం జరి గిందన్నారు.రాబోవు రోజుల్లో మిగతా ఆటోలో కూడా ఈ యొక్క స్టిక్కరింగ్ వేయడం జరుగుతుందని అన్నారు. ఈ రోజు మెట్ పల్లి పట్టణంలో సుమారు 346 ఆటో లకు (ఆటో ముందు, వెనక, డ్రైవర్ సీట్ వెనకాల ప్రయాణికులకు కనిపించే విధంగా) స్టిక్కరింగ్ చేయడం జరిగిందని ప్రయాణికులు ఎవరైనా ఆటోలో ప్రయాణించే ముందు మొదట గా ఆ ఆటోకు మై ఆటో ఇస్ సేఫ్ అనే స్టిక్కరింగ్ ఉందా అని గమనించాలని సూచించారు. ఆటోలో ప్రయాణిస్తున్న ప్పుడు ఏదేనా -2లో








## మతసామరస్యానికి ప్రతీకగా

# ఆల్ఫోర్స్ దావత్ ఏ ఇఫ్తార్ వేడుకలు

-ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురి కాకుండా పకడ్బందీగా చర్యలు

**చురకలు ప్రతి నిధి,కరీంనగర్, మార్చి, 26 :** మొహమ్మద్ ప్రవక్త అల్లా బోధనలు చాలా మార్గదర్శకమని మరియు అభివృద్ధికి బాటలు వేస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ మైదానంలో మతసామరస్యానికి ప్రతీకగా ఏర్పాటు చేసినటువంటి అల్ఫోర్స్ దావత్ -ఏ- ఇఫ్తార్ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లింలు 30 రోజులు ఉపవాసాన్ని కఠినంగా పాటిస్తూ అల్లా బోధనలు స్మరించుకుంటూ ఉంటారని ఈ బోధనల ద్వారా సమాజంలో అభివృద్ధితో పాటు శ్రేయస్సును పెంపొందించవచ్చని వారు తెలిపారు.మన దేశంలోనే కాకుండా దేశ విదేశాల్లో సైతం ఈ సాంప్రదాయాన్ని కొనసాగించడం చాలా శుభ పరిణామం అని వారు చెప్పారు. అల్లా బోధనలను విన్నవారికి, తెలిపే వారికి చాలా లాభాలు జరుగుతాయి అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు.నేడు అభివృద్ధి జరుగుతున్న తరుణంలో -2లో

## కొత్త పంచాయితీలను

# రెవెన్యూ గ్రామాలుగా ఏర్పాటు చేయాలి



జగిత్యాల ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం తండాలను,ఇతర పల్లెలను గ్రామ పంచాయతీలుగా నూతనంగా ఏర్పాటు చేసిన వాటిని రెవెన్యూ గ్రామాలుగా గుర్తించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రభుత్వానికి, రెవెన్యూ శాఖ కు సూచించారు.బుధవారం జీవన్ రెడ్డి శాసన మండలిలో ఈ అంశాన్ని గూర్చి మాట్లాడారు.గతంలో కొత్త గ్రామపంచాయతీలుగా ఏర్పడ్డ వాటితో పాటు గత ప్రభుత్వం తండాలను కొత్తగా గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసినప్పటికి భూముల హద్దులు, సర్వే నంబర్ల వారీగా పట్టా భూముల విషయం గూర్చి జిల్లా రెవెన్యూ శాఖ పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టకపోవడంతో కొత్త పంచాయితీలకు ఆదాయం రావడం లేదని వివరించారు.భూముల క్రయ, విక్రయాలు రైతులు చేసినప్పుడు ఆదాయం పాత పంచాయతీ లకే వెళు ్తందని ఆందోళన వ్యక్తం చేశారు.రెవెన్యూ శాఖ ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని కొత్త పంచాయతీలోని భూముల సర్వే నంబర్లను డిలీమిటేషన్ చేసి రెవెన్యూ గ్రామాలుగా గుర్తిస్తే రెవెన్యూ పరంగా ఆదాయం కొత్త పంచాయతీలకు వస్తుందని ఈ దిశలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించాలని జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని, రెవెన్యూ శాఖ మంత్రిని కోరారు.గతంలో ఏర్పడ్డ వాటితో పాటు బీ ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన నూతన గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామాలుగా ఏర్పాటు చేసి వాటికీ ఆదాయం మార్గాలు చూపాలని జీవన్ రెడ్డి సూచించారు.అంతే కాకుండా కొత్తగా ఏర్పాటైనా గ్రామపంచాయతీ ల్లో రేషన్ షాపులు ఏర్పాటు చేయకపోవడంతో ఇంకా రేషన్ సరుకుల కోసం పక్కనున్న పాత పంచాయతీలకే ప్రజలు వెళ్తున్నారని జీవన్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. -2లో

## ప్రభుత్వ స్థలాలు

# ఆక్రమణకు గురి కాకుండా పకడ్బందీగా చర్యలు

**-జగిత్యాల కలెక్టర్ బి.సత్య ప్రసాద్**



చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 26 : ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురి కాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటామని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు.బుధవారం జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో అక్రమనకు గురైన 90 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రభుత్వ స్థలాన్ని సందర్శించి సర్వే నెంబర్లు వ్యూ పాయింట్స్ చెక్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో సర్వే నెంబర్ 251, 437 సర్వే నెంబర్ కు సంబంధించి 90,ఎకరాల్లో ప్రభుత్వ అసైన్ ల్యాండ్ కు సంబంధించిన సర్వే చేపట్టడం జరిగిందని, సర్వే తర్వాత ఏవైతే పట్ట అయినా భూములు ఉన్నాయో అవి అన్నీ కూడా పిఓటి యాక్ట్ క్రింద రద్దు చేయడం జరిగిందన్నారు. ఏవైతే సెల్ అయి రిజిస్ట్రేషన్ అయినవి ఉన్నాయో అవన్నీ కూడా క్యాన్సిల్ చేయడం జరిగిందనన్నారు. కావున 90, ఎకరాల్లో ప్రభుత్వ స్థలంలో ని సర్వేనెంబర్ 437,251, లో ఆన్ రికార్డు పరంగా గవర్నమెంట్ రికవరీ చేసుకుందని, ప్రభుత్వం పరంగా గవర్నమెంట్ ల్యాండ్ జాబితాలో ఉందన్నారు.ఇతరులు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వారికి రిజిస్ట్రేషన్ అనేది కాదని తెలిపారు. అంతా కూడా ప్రభుత్వ రికార్డ్ జాబితాలో ఉందన్నారు. గ్రౌండ్ లెవెల్లో మొత్తం అంత పరిశీలించడం జరిగిందని, ముందుగా ఎవరైతే స్థలం కొన్నవారు ఇతరులకు అమ్ముకోవడం జరిగిందని, వాళ్లు ఇక్కడ ఇటుక బట్టి వ్యాపారం చేయడం అంతా కూడా ప్రత్యక్షంగా చూడడం జరిగిందన్నారు. 48 గంటలలోపు -2లో

# "ఉత్తమ పల్లె దవఖాన" గా వేములకుర్తి

**- వైద్యసేవలతో జగిత్యాల జిల్లాలో అగ్రస్థానం**
**- కేంద్ర బృందం సభ్యుల ప్రశంసలు**

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (26) :** మారుమూల ప్రాంతమైన జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వేములకుర్తి పల్లెదవాఖాన (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్) వైద్యసేవలతో ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా జిల్లా స్థాయిలో ఉత్తమ పల్లె దవాఖానగా ఎంపిక కావడం విశేషం. రెండు రోజుల కిందట పీఆర్సీ (పీపుల్స్ రిసోర్స్ సెంట్రల్) కేంద్ర బృందం ఈ పల్లె దవాఖానను సందర్శించింది. దవాఖానలో అందిస్తున్న వైద్యసేవలు, సిబ్బంది పనితీరును అభినందించారు. ఈ దవాఖాన పరిధిలో బర్దీపూర్, మూల రాంపూర్,వేములకుర్తి గ్రామాలు ఉన్నవి. దవాఖానలో ఒక ఎం ఎల్ హెచ్పి రమ్య,ఇద్దరు ఏఎన్ఎంలు సుజాత, మౌనిక,లవణ్య,బగ్యలక్మి,మేఘన,లక్ష్మీ,రాణి,నుర్జన్ 6గురు ఆశా కార్యకర్తలు తమ విధులు నిర్వర్తిస్తారు. ప్రతి శని, బుధవారం బాలింతలు,చిన్నపిల్లలకు టీకాలు, అవసరమైన మందులు ఇస్తారు.ప్రతి రోజు దవాఖానలో మధుమేహం, బ్లడ్అషర్, హెచ్ఐవి వంటి ఇతరాత్ర వ్యాధి నిర్ధారణకు సంబంధించి రక్త పరీక్షలు జరుపుతారు.వారానికి ఒక సారి ఈ మూడు గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తారు. చాటుకుంటున్నది. జిల్లా స్థాయిలో ఉత్తమ పల్లె దవాఖానగా ఎంపికైంది. ఇటుక బట్టీలు, ఫౌల్ట్రీ ఫారాల్లో పనిచేసే



వలస కార్మికుల వద్దకు వెళ్లి అవసరమైన పరీక్షలు నిర్వహిస్తూ మందులను అందజేస్తారు.ప్రతి శుక్రవారం మురికి ప్రాంతాల్లోని కాలనీల్లో డ్రైడే కార్యక్రమాన్ని చేపట్టి ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తుంటారు. ఈ నెల 25న డాక్టర్ రమణ, డాక్టర్ .శ్రీనివాస్, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ అంజిత్ రెడ్డి,వైద్య సత్యనారాయణ, మురళీధర్, రవింధర్, విజయబస్కార్ సిబ్బంది నేతృత్వంలో కేంద్ర బృందం ఈ దవాఖానను పరిశీలించారు. వైద్యసేవలపై గ్రామంలో ప్రజలను వైద్యసేవలపట్ల వివరాలు సేకరించారు. అనతరం సిబ్బందిని పలు పశ్నలను అడిగి తెలుసుకున్నారు. మారుమూలప్రాంతంలో అందిస్తున్న వైద్యసేవలపై బృందం సభ్యులు ప్రశంసలు కురిపించారు.జిల్లా స్థాయిలో ఉత్తమ పల్లె దవాఖానగా ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ అందించే సేవలు**

సేవల విస్తరణను దశలవారీగా ప్రణాళిక చేయబడింది. ప్రారంభదశగా, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు అంటువ్యాధి కానివ్యాధులు మరియు క్షయ మరియు కుష్టు వ్యాధి వంటి దీర్ఘకాలిక అంటు వ్యాధుల స్క్రీనింగ్, నివారణ, నియంత్రణ మరియు నిర్వహణను ప్రవేశపెట్టాయి.

**గర్భధారణ మరియు ప్రసవ సమయంలో జాగ్రత్తలు.**

నవజాత శిశువులు మరియు శిశు ఆరోగ్య సంరక్షణ సేవలు,బాల్యం మరియు కౌమార ఆరోగ్య సంరక్షణ సేవలు,కుటుంబ నియంత్రణ, గర్భ నిరోధక సేవలు మరియు,ఇతర పునరుత్పత్తి ఆరోగ్య సంరక్షణ సేవలు, అంటు వ్యాధుల నిర్వహణ: జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు సాధారణ అంటు వ్యాధుల నిర్వహణ మరియు తీవ్రమైన సాధారణ అనారోగ్యాలు మరియు చిన్న వ్యాధులకు సాధారణ అవుట్ పేషెంట్ సంరక్షణ.అంటువ్యాధి కాని వ్యాధులు మరియు క్షయ మరియు కుష్టు వ్యాధి వంటి దీర్ఘకాలిక అంటు వ్యాధుల స్క్రీనింగ్, నివారణ, నియంత్రణ మరియు నిర్వహణ, ప్రాథమిక నోటి ఆరోగ్య సంరక్షణ,కామన్ కంటి మరియు ఈఎన్ టి సమస్యలకు సంరక్షణ వృద్ధులు మరియు అనుబంధ ఆరోగ్య సంరక్షణ సేవలు అత్యవసర వైద్య సేవలు మానసిక ఆరోగ్య రుగ్మత యొక్క స్క్రీనింగ్ మరియు ప్రాథమిక నిర్వహణ

**ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ యొక్క భాగాలు**

**సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ (సిపి హైచ్ ఎస్ ) యొక్క ముఖ్యభాగాలు:**

నిరంతర సంరక్షణ – టెలి-హెల్త్,మందులు మరియు విస్తరిస్తున్న రోగ నిర్ధారణలు,ఫైనాన్సింగ్/ప్రొవైడర్ చెల్లింపు సంస్కరణలు,బలమైన ఐటీ వ్యవస్థ ఖర్చు చేసిన సర్వీస్ డెలివరీ, జ్ఞాన అమలు కోసం భాగస్వామ్యం, మానవ వనరులను మరియు బహుళ నైపుణ్యాలను విస్తరించడం,సమాజ సమీకరణ మరియు ఆరోగ్య ప్రచారం సిబ్బంది,గ్రామ ప్రజల సహకారం తోనే



జిల్లా లో అగ్రస్థానం

**కమ్యూనిటీ ఆరోగ్య వైధ్యదికారి పడాల రమ్య**

పల్లే దావఖాన (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్) లో పనిచేసే సిబ్బంది గ్రామ ప్రజల సహకారం. గ్రామ అదికారులు పుర్తి స్థాయి అవగాహన కల్పించి ప్రజలకు అందించవలసిన సేవలు పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి పల్లె దావకానను వాడుకోవడం పట్ల సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తమై సీజనల్ వ్యాధుల పట్ల తదితర సమస్యల పట్ల స్పందించి మందులు అందించడంతో నే ప్రథమ స్థానంలో నిలిచింది.

## జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు గుల్లకోట విద్యార్థిని



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 26 :** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన అరిగెల వైశాలి ఈనెల 26 నుండి 29 వరకు ఉత్తరప్ర దేశ్ రాష్ట్రం లక్నో లో జరుగు తున్న 47 వ జాతీయ జూనియర్ బాలికల హ్యాండ్ బాల్ పోటీల కు ఎంపికైంది.ప్రస్తుతం వైశాలి ధర్మారం మోడల్ స్కూల్ లో ఇంటర్ చదువుతుంది.హ్యాండ్ బాల్ అసోసియేషన్ తెలంగాణ, (ఎచ్ఏఐ)ఆద్వర్యంలో ఈనెల 9 న హైదరాబాద్ ఎల్ బి స్టేడియం లో జరిగిన సెలెక్షన్ ట్రయల్స్ జూనియర్ బాలికల విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి ఉమ్మడి కరీంనగర్ జిల్లానుండి జాతీయ స్థాయి పోటీలకు ఈమె ఎంపికైనట్లు కరీంనగర్ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు వద్లూరి రాజేందర్, జిట్టబోయిన శ్రీను లు తెలిపారు.ఈమెఎంపిక పట్ల మాజీ ఎంపీపీ పొనుగోటి శ్రీనివాసరావు, సాన యాదిరెడ్డి, ఎంఈఓ రామచంద్రం,మాజీ సైనికులు ముదుగంటి వెంకట రమణారెడ్డి ఒజ్జెల మహేష్, సీనియర్ క్రీడాకారులు బాస మహేష్, జైనపురం సాయికు మార్, మౌనిక, సన, ప్రజా ప్రతినిదులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సభ్యులుగా వనిత



**చురకలు విలేకరి, రాయికల్, మార్చి 25 :** జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సభ్యులుగా రాయికల్ పట్టణానికి చెందిన న్యాయవాది అల్లే వనిత నియమితులైనట్లు బుధవారం తెలిపారు.గత కొన్ని సంవత్సరాలుగా న్యాయ సలహాలతో పాటు సామాజిక సేవకు గుర్తింపుగా జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సభ్యులుగా నియామకం అయ్యారు.జీ వో ఎం ఎస్ నెంబర్198 (లా అండ్ జే - హోమ్ - కోర్ట్స్ ఏ1) డిపార్ట్మెంట్ ) ఎంపికై మహిళలకు స్ఫూర్తిగా నిలిచిన న్యాయవాది వనితను పలువురు న్యాయవాదులు ప్రముఖులు అభినందించారు.

### సిఎం, మంత్రుల చిత్రపటాలకు

# పేద ఆర్యవైశ్యుల పాలాభిషేకం

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 26 :** రాజీవ్ యువ వికాస పథకానికి పేద ఆర్యవైశ్యులను అర్హులుగా ప్రకటిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో ఆర్యవైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సముద్రాల రమేష్ గుప్తా ఆధ్వర్యంలో నిరుపేద ఆర్యవైశ్య కుటుంబా లు ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం రాజారాం పల్లి వద్ద బుధవారం రాష్ట్రసీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే గడ్డం వివేక్,రాష్ట్ర ఆర్యవైశ్యకార్పొరేష న్ చైర్మన్ కాల్వ సుజాత ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం సముద్రాల రమేష్ గుప్తా మాట్లా డుతూ ఆర్యవైశ్య సామాజిక



వర్గంలో ఆర్థికంగా వెనుకబడిన పేద ఆర్యవైశ్యయువకులుఎంతో మంది ఉన్నారని,వారికి రాజీవ్ యువ వికాస పథకానికి అర్హులు గా ప్రకటించడం పట్ల హర్షంవ్యక్తం చేశారు.ఆర్యవైశ్య రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ కాల్వ సుజాత నిరుపేద ఆర్య వైశ్య కుటుంబాలకు రాజీవ్ యువ వికాస పథకం వర్తింప జేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లగా సానుకూలంగా స్పందించి అర్హులుగా ప్రకటించడం పట్ల సీఎం రేవంత్రెడ్డి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. నిరుపేద ఆర్య వైశ్య కుటుంబాల యువకులు ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్ తహశీల్దార్ ద్వారా పొంది దరఖాస్తు చేసుకోవాల న్నారు ఈ నిర్ణయంతో నిరు పేద ఆర్యవైశ్య కుటుంబాలు ప్రభుత్వా నికి రుణపడి ఉంటాయ న్నారు.ఆర్యవైశ్య సంఘ నాయకులు రాయించు సదాశివ్, గంప సంతోష్, చౌడా రపు సాగర్, చిట్టి మల్ల రమేష్, సంతోష్,శ్రీనివాస్,రవి కిరణ్, ముత్యం శ్రీను, శివకుమార్, వర్షిత, చంద్ర శేఖర్, వెంకటేశం, రావి కంటి లక్ష్మణ్, ఇరుకుల్ల సంతోష్ పాల్గొన్నారు.

# కోనాకార్పస్ మొక్కల తొలగింపు హర్షణీయం

**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి, మార్చి 26 :** పర్యావరణానికి హాని కలిగించే కోనాకార్పస్ మొక్కలను సత్వరమే తొలగించాల్సిందిగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రభుత్వానికి సూచచించిన నేపథ్యంలో టీపీసీసీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు ఎండి రైసోద్దిన్ మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హరితహారం పేరుతో పక్షులు కూడా వాలని కోన కార్పస్ మొక్కలను జాతీయ రహదారి డివైడర్ల పై విరివిగా పెంచారని, దీనిపై ఆందోళన వ్యక్తం చేసిన టిపిసిసి సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ అప్పట్లో స్థానిక పాలకవర్గాన్ని హెచ్చరిస్తూ.. కోన కార్పస్ మొక్కల నుండి విడుదలయ్యే కార్బన్ డయాక్సైడ్ మూలంగా ప్రజలలో





తీవ్రమైన శ్వాస కోస ఇబ్బందులు తలెత్తి, ప్రజలు అనారోగ్యాల బారిన పడే ప్రమాదముందని, ప్రపంచ దేశాలు సైతం ఈ మొక్కలను నిషేధించారని, పర్యావరణానికి హాని కలిగించే ఈ మొక్కలను నిర్మూలించాలని కొమిరెడ్డి కరంచంద్ అప్పటి పాలకవర్గాన్ని డిమాండ్ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజల శ్రేయస్సు కోరే ప్రస్తుత ప్రభుత్వం కోన కార్పస్ మొక్కలను తొలగించాలని నిర్ణయించడం హర్షించదగ్గ పరిణామని ఆనందం వ్యక్తం చేస్తూ కోనాకర్పస్ మొక్కల పెంపకాన్ని మొదటినుంచి వ్యతిరేకిస్తున్న కొమిరెడ్డి కరంచంద్ చిత్రపటానికి ఈ సందర్భంగా పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు న్యాయవాది ఎలుముల రాంబాబు, ఖాజా అజీమ్, న్యాయవాది కొమిరెడ్డి శేషు, వేణు, చిదుగు కృష్ణ, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పెంట ప్రణయ్, పట్టణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంఘ గంగాధర్, ఎస్సీ సెల్ మాజీ టౌన్ ప్రెసిడెంట్ బర్ల వంశీ, టీపీసీసీ ఫిషరీస్ డి ఎఫ్ సి ఎస్ పల్లికొండ ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ తైసిన్, మండల అధికార ప్రతినిధి కంతి హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద బాలికకు ఉచిత వైద్య సహాయం

**-ఆపరేషన్ చేయించి ఆదుకున్న మెట్ పల్లి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు**
**-అవ్ని ఆసుపత్రిలో బాలికకు ఆపరేషన్**





**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి, మార్చి 26 :** మెట్ పల్లి నిత్య సాయి చార్టిబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మరోసారి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. ఇప్పటికే ఎంతోమంది నిరుపేదలకు ఉచిత వైద్య సదుపాయాన్ని కల్పిస్తూనే 14 సంవత్సరాలు కలిగిన ఓ నిరుపేద కుటుంబానికి చెందిన బాలికకు ఉచిత ఆపరేషన్ నిర్వహించి సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించారు. వివరాల్లోకి వెళితే... జగిత్యాల జిల్లా మెట్ పల్లి మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన బీ. భవ్యశ్రీ అను బాలిక రాధా ధర్మరాజుల కుమార్తె. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఎక్కడ చికిత్స చేయించినప్పటికీ తగ్గకపోవడంతో ఈ విషయం తెలుసుకున్న మెట్ పల్లి నిత్య సాయి చార్టిబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పాప ఆరోగ్య పరిస్థితిని గమనించి తమకు చెందిన హైదరాబాదులోని కొంపల్లిలో గల అవ్ని ఉమెన్స్ ఆసుపత్రిలో అడ్మిషన్ ఇప్పించి చికిత్స ప్రారంభించారు. బాలికకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం చాతిలో ఏర్పడిన కణతి కారణంగా ఇబ్బంది పడుతున్నట్లు గుర్తించారు. వెంటనే ఈ విషయాన్ని వారి తల్లిదండ్రులకు వివరించి ఆపరేషన్ చేయాలని సూచించారు. తల్లిదండ్రుల అనుమతి మేరకు ఆపరేషన్ ను విజయవంతంగా పూర్తి చేసి చాతిలో పేరుకుపోయిన కణతిని తొలగించారు. ఈ ఆపరేషన్ కు బయట ఆసుపత్రుల్లో సుమారు రూ. 80 వేల వరకు ఖర్చు అవుతుండగా బాలిక కుటుంబ ఆర్థిక పరిస్థితి గమనించిన ఆసుపత్రి నిర్వాహకులు మెట్ పల్లి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆపరేషన్ ను ఉచితంగానే చేశారు. బాలిక కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించి మానవత్వంతో ముందుకు వచ్చి ఉచిత ఆపరేషన్ ను నిర్వహించిన ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ చిట్నేని హేమా రెడ్డి రఘులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఉచిత ఆపరేషన్ చేయడానికి ముందుకు వచ్చిన సందర్భంగా మెట్ పల్లి పరిసర ప్రాంత ప్రజలు వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాల ను నిరంతరం కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# లలితకళా సమితి అధ్యక్షులుగా మురళి





**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి, మార్చి 26 :** లలితకళా సమితి నూతన అధ్యక్షులుగా గోధుర్ మురళి, ప్రధాన కార్యదర్శిగా కోటగిరి చైతన్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం లలితకళా సమితి భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లుగా ప్రస్తుత అధ్యక్షులు మట్టెల గంగాధర్, లలితకళాసమితి కన్వీనర్, న్యాయ సలహాదారులు, జగిత్యాల జిల్లా రంగస్థల కళాకారుల సమాఖ్య కన్వీనర్ కోటగిరి వెంకటస్వామిలు ప్రకటించారు. నూతన కార్యవర్గంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గా మట్టెల గంగాధర్, ఉపాధ్యక్షులుగా తిరుక్కోవేల లక్ష్మణస్వామి, దేశిరాజు అంజయ్య, బండారి గంగారాం, కోశాధికారిగా తంగళ్లపల్లి నవీన్ కుమార్, సహాయ కార్యదర్శులుగా మహేందర్, సొప్పరి శ్రీనివాస్, జగదీశ్వర్, మద్రి భాస్కర్, సలహాదారులుగా సౌడాల కమలాకర్, మాన్కల గంగాధర్, అందె మారుతి, ఇల్లేందుల అరుణ్ కుమార్, పరాంకుశం నర్సయ్య, నాట్యాచార్యులుగా భూపతి గౌడ్, పిన్నమ్ శెట్టి మధు, బండి చంద్రశేఖర్, అనిల్, మీడియా ఇంచార్జ్ లు గా ఎలిగేటి కృష్ణ, గంగా శ్రీనివాస్, సంజీవ్, దుంపేట స్వామిగౌడ్, తరి రాజశేఖర్, కార్యవర్గ సభ్యులుగా రాజారామ్, యస్. ఏ. రాజు, పి.ఎల్.రెడ్డి, ఎం.డి. షాబీర్, ఎం.విజయ్,దినేష్, నాగభూషణ్, బండి రవి, బి. భూమయ్య లను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

# నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 26 :** వినియోగదారులకు మరింత మెరుగైన , నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించే లక్షంగా జగిత్యాల సర్కిల్ పరిధిలో కెపాసిటర్ బ్యాంకులు 115 అమర్చినట్లు సూపెరిండెంట్ ఇంజనీర్ సాలియా నాయక్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు లైన్లలో కెపాసిటర్ బ్యాంకులు 41 అమర్చినట్లు, వోల్టేజ్ లో హెచ్చు తగ్గులు లేకుండా ఎంతగానో కెపాసిటర్ బ్యాంకులు ఉపయోగపడు తాయన్నారు. కెపాసిటర్ బ్యాంకులు పెట్టడం వలన సబ్ స్టేషన్ , లైన్లలో విద్యుత్ సరఫరాలో ఓవర్ లోడ్ కాకుండా నియంత్రిస్తున్నదన్నారు . సబ్ స్టేషన్ లలో వన్ ఎం విఏఆర్, టూ ఎం విఏఆర్ కెపాసిటర్లు పెడుతు న్నామని, అలాగే 11 కెవి లైన్లలో 600 కెవిఆర్ కెపాసిటర్లు అమర్చడం వలన పవర్ ఫాక్టర్ మెరుగు పడుతుందన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు, పారిశ్రామిక ఫీడర్లలో వోల్టేజ్ వలన మోటార్లు కాలిపోకుండా ఉండేందుకు కెపాసిటర్ బ్యాంకులు దోహదపడుతాయన్నారు. విద్యుత్ సరఫరా వ్యవస్థలో రీయాక్టివ్ పవర్ కాంపన్సేషన్ ద్వారా పవర్ ఫ్యాక్టర్ గణనీయంగా మెరుగు పరచడానికి కెపాసిటర్ బ్యాంకులు దోహద పడుతున్నాయన్నారు. టెక్నికల్ నష్టాలు ఘననీయంగా తగ్గుతాయని, పరికరాల మన్నిక కూడా చాల కాలం పెరుగుతుందన్నారు. పారిశ్రామిక వినియోగదారులకు కెపాసిటర్లు పెట్టుకోవడానికి ప్రోత్సహిస్తున్నా మన్నారు. వీటివలన ట్రాన్స్ఫార్మర్లపై లోడ్ భారం తగ్గి మోటార్లు కాలిపోకుండా మన్నిక పెరుగుతుందని తెలిపారు.వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించే కంకణ బద్ధులై పనిచేస్తున్నామని స్పష్టం చేశారు.

# ఆలయ అభివృద్ధి పనుల పరిశీలన



**చురకలు విలేకరి, బీర్పూర్, మార్చి 26 :**

బీర్పూర్ మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన శ్రీలక్ష్మి నర్సింహస్వామి ఆలయ అభివృద్ధి పనులను బుధవారం దేవాదాయ శాఖ డిప్యూటి ఇంజనీర్ రాజేష్, అసిస్టెంట్ ఇంజనీర్ స్థపతి వెంకటేష్ లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ పనులను పర్యవేక్షించి అధికారులు, సిబ్బంది పలు సూచనలు చేశారు. పనులను నాణ్యతతో చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, మాజీ ఎంపిపి మసక్తి రమేష్, మాజీ చైర్మన్ నేరెళ్ల సుమన్, అర్చకులు పెద్ద సంతోష్ చార్యులు, చిన్న సంతోష్ చార్యులు, మధు చార్యులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వపాప హరణం.. పంచాంగ శ్రవణం



**చురకలు విలేకరి, రాయికల్, మార్చి 25 :** సర్వపాప హరణం పంచాంగ శ్రవణమని జ్యోతిష్య జ్ఞాన రత్న అవార్డు గ్రహీత మునుగోటి రమేష్ శర్మ అన్నారు.బుధవారం రాయికల్ పట్టణంలో విశ్వావసు నామ సంవత్సర పంచాంగ పుస్తకాలను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు మాట్లాడుతూ ప్రకృతి లో మార్పు సంభవించే ఉగాది నిజమైన కొత్త సంవత్సరమని సూచించారు.జగిత్యాల పట్టణ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మోతె ఉమాకాంత్ మాట్లాడుతూ హైందవ సంస్కృతి సంప్రదాయాలలో ఉగాది రోజు పంచాంగం వినటం వల్ల సకల సంపదలు చేకూరుతాయని వివరించారు.ఈకార్యక్రమంలో పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ,కొత్తపెల్లి శ్రీనివాస్, బ్రాహ్మణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మతాలకతీతంగా సోదరబావం పెంపొందించాలి



**చురకలు విలేకరి, కోరుట్ల, మార్చి 26 :** మత సామరస్యానికి ప్రతిక గా నిలిచే రంజాన్ మాసం సందర్భంగా తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ ను బుధవారం తన నివాసంలో జమాతే ఇస్లాం కోరుట్ల పట్టణ అధ్యక్షులు ఎండి.ఇలాయాస్ ఖాన్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పేట భాస్కర్ కు ఇఫ్తార్ ఫలాలు అందించారు. మతాలకతీతంగా సోదరబావం, ప్రేమతత్వం పెంపొందించే ప్రయత్నంలో అందరు భాగస్వామ్యులు కావాలని పేట భాస్కర్ కోరారు.

## కామర్స్ విద్యార్థులకు అపారమైన అవకాశాలు




**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 26 :** కామర్స్ విద్యార్థులకు అపారమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలచైర్మన్ యాద రామకృష్ణ అన్నారు. జగిత్యాలలోని రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో ఇంటర్మీడియట్ సెకండియర్ విద్యార్థులకు బుధవారం నిర్వహించిన కామర్స్ టాలెంట్ టెస్ట్ కు విశేష స్పందన లభించింది. కామర్స్ లో విద్యార్థుల ప్రతిభను వెలికి తీయుటకు నిర్వహించిన ఈ పరీక్షలొ సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పరీక్షలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులతో పాటు సర్టిఫికెట్ అందజేశారు.ప్రథమ స్థానాన్ని అల్ఫోర్స్ జూనియర్ కళాశాలకు చెందిన గ్రీష్మ కైవసం చేసుకున్నది. ద్వితీయ, కన్సోలేషన్ బహుమతులను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాల చైర్మన్ యాద రామకృష్ణ మాట్లాడుతూ కామర్స్ విద్యార్థులు తమ నేర్చుకున్న విద్యకు నైపుణ్యాన్ని జోడిస్తే మంచి వ్యాపారవేత్తలుగా ఎదుగుతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నలంద డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీపాద నరేష్%ఓ% రామకృష్ణ డిగ్రీ కళాశాల డైరెక్టర్ పల్లెర్ల నరేష్, ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్, కామర్స్ అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

# వేడుకగా అల్ఫోర్స్ "ల్యూమినస్" వార్షికోత్సవ వేడుకలు





**చురకలు విలేఖరి,జగిత్యాల, మార్చి, 26 :** విద్యార్థులకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందించాలని మరియు వారికి వివిధ పోటీ పరీక్షలలో పాల్గొనేందుకు ప్రోత్సాహం అందించి విజేతలుగా తీర్చిదిద్దాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి గారు జగిత్యాల లోని ఒక ప్రైవేటు వేడుక మందిరంలో అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ మరియు అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ వారు సంయుక్తంగా నిర్వహించిన "ల్యూమినస్" వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ప్రారంభానికి ముందు వారు చదువుల తల్లి సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి,జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను వేడుకగా ప్రారంభించి విద్యార్థులకు శుభాభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు అన్ని రకాలుగా చేయూత నిస్తున్నామని మరియు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా పాఠశాల విద్యా విధానాలను అమలుపరుస్తూ విజయం పరంపరను ఇతర విద్యా సంస్థలకు దీటుగా కొన సాగిస్తూ విద్యారంగానికి మార్గదర్శకంగా నిలుస్తున్నామని హర్షం వ్యక్తం చేశారు.తల్లిదండ్రులు వారి పిల్లలతో జాగ్రత్తగా వ్యవహరించాలని ముఖ్యంగా నేటి కాలంలో యువత బెట్టింగ్ యాప్ ల ద్వారా తీవ్రంగా నష్టపోవడమే కాకుండా ప్రాణాలను సైతం త్యాగం చేస్తున్నారని ఇది చాలా విచారకరమని తెలుపుతూ ప్రతి విద్యార్థి లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని లక్ష్యాలను సాధించే విధంగా కృషి చేసి అగ్రగామిగా ఉండేందుకు ఉత్సాహాన్ని ప్రదర్శించి ఉత్తమంగా ఉండాలని సూచించారు. వార్షిక ప్రణాళికలో భాగంగా పాఠశాల స్థాయిలో నిర్వహించినటువంటి వివిధ ప్రతిభా పాటవ పోటీలలో మరియు క్రీడా పోటీలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి రానున్న రోజుల్లో మరిన్ని అపూర్వ విజయాలను సొంతం చేసుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, శ్రేయోభిలాషులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. వేడుకగా నిర్వహించినటువంటి వార్షికోత్సవ సంబరాలు భాగంగా విద్యార్థుల ప్రదేశించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నాటికలు ఆలోచింప చేయడమే కాకుండా మంత్రముగ్ధులను చేసింది.


# ఉద్యోగులకు ఈ నెల 28న నెలవారీ జీతాలు ఇవ్వండి

## -ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి



**చురకలు విలేఖరి,హుజురాబాద్, మార్చి, 26 :** రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలలో ప్రభుత్వ ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు కార్మికులకు ఈనెల 28వ తేదీ రోజున ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం నెలవారీ జీతం ఇచ్చినట్లయితే చాలా బాగుంటుందని ఎందుకంటే మార్చి నెల ఇన్కమ్ టాక్స్ బకాయిలను జీవితంలో నుండి చెల్లించటం వలన ప్రభుత్వ ఉద్యోగులకు ఆ నెల జీతం లో 25% కూడా ప్రభుత్వ ఉద్యోగులకు జీతం మిగలలేదు కనుక ఈ నెలలో ముస్లిం సోదరులకు రంజాన్ ఈదుల్ ఫితర్ పెద్ద పండుగ మరియు హిందూ సోదరులకు ఉగాది రెండు పండుగలు కలిసి వస్తున్నాయి కనుక ప్రభుత్వ ఉద్యోగులకు పండుగ సందర్భంలో కుటుంబ సభ్యులకు కొత్త బట్టలు మరి పండుగ సందర్భంగా చాలా ఖర్చులు ఉంటాయి కనుక ఒకటో తేదీ ఏప్రిల్ కాకుండా మార్చి నెల 28వ తేదీ రోజున ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి ఆర్థిక శాఖ బట్టి విక్రమార్క ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతకుమారి లకు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల గజిటెడ్ నాన్ గజిటెడ్ ఉపాధ్యాయులు పెన్షనర్లు మరియు కార్మికుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు ఈనెల 28వ తేదీ రోజు లోపే ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం నెలవారి జీతం కనుక ఇచ్చినట్లయితే అందరూ పండుగల సందర్భంగా మంచిగా జరుపుకుంటారు కనుక రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చీఫ్ సెక్రటరీ శాంతకుమారి చొరవ తీసుకొని ఎలాగైనా ఈనెల 28వ తేదీలోపు ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చినట్లు చర్యలు చేపట్టాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు.

# మద్యానికి బానిసై ఉరివేసుకొని ఆత్మహత్య



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 26 :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఇస్లాం నగర్ కు చెందిన మొహమ్మద్ ముజాహిద్ (ముజ్జు 34) అనే వ్యక్తి బుధవారం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గత నెల రోజుల క్రితం భార్యతో విడాకులు చేసుకొని కమాన్ పూర్ లో ఉంటున్నాడు. అప్పటినుండి మధ్యానికి బానిసై మానసికంగా కృంగిపోయి ఇంట్లో ఎవరూ లేని సమయంలో సజ్జ కు ఉండే కొండి కి ఉరివేసుకొని ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. ఎస్సై కొట్టే ప్రసాద్ ఆదేశాల మేరకు ఏఎస్ఐ బాలాజీ నాయక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## కోటియాభై లక్షల

# దీర్ఘకాలిక రుణాలు సభ్యులకు అందజేశాం

## -సింగిల్ విండో ఉపాధ్యక్షులు బుగ్గ కృష్ణమూర్తి శర్మ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 26 :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తిమ్మాపూర్ మహా జన సభ సింగిల్ విండో ఉపాధ్యక్షులు బుగ్గ కృష్ణ మూర్తి శర్మ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా మహాసభను ఉద్దేశించి ఉపాధ్యక్షులు బుగ్గ కృష్ణమూర్తి శర్మ మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరంలో కోటి యాభై లక్షల దీర్ఘకాలిక రుణాలు సభ్యులకు అందజేశామని స్వల్పకాలిక రుణాలు ఐదు కోట్ల రూపాయలు అందజేశామన్నారు, సకాలంలో ఎరువులు అందజేశామని ఈ ఆర్థిక సంవత్సరంలో సంఘంలోని గ్రామాలలో లక్ష క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు జరపడం జరిగింది రాబోయే రోజుల్లో మరిన్ని సేవలు అందజేస్తామని సంఘం లాభాలలో పయనిస్తుందని యాసంగి సీజన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీ ద్వారానే కొనుగోలు నిర్వహిం చాలని రైతులందరూ కోరుతున్నారు అని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు ,గుర్రాల సత్తిరెడ్డి, పెంజర్ల నారాయణ, రాణవేణి లక్ష్మణ్, గుగులతో నరహరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మర్రి నారాయణరెడ్డి సభ్యులు రైతులు సెక్రటరీ కొండ శశివర్ధన్ గౌడ్ సిబ్బంది రాగం శ్రీకాంత్, అందే సతీష్, పిట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# 'రత్న' పురం కాదు 'చెత్త' పురం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 26 :** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో చెత్తాచెదారం ఉన్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు.రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రాంనగర్ ను పారిశుధ్య సిబ్బంది సరిగా పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.కాల్వలలోని మురికి నీళ్లు రోడ్లపైకి రావడం జరుగుతుంది అని కాలువలను శుద్ధి చేయడం లేదు చెత్త మొత్తం పేరుకుపోయి ఉంటుంది అని ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని బోరింగ్‌లు సరిగా పని చేయడం లేదని పలు మార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని రిపేర్ చేయడానికి నేడు రేపు అని కాల యాపన చేస్తున్నారు అని ఆరోపణలు వస్తున్నాయి.ఇకనైనా సిబ్బంది పట్టించుకోని ఎడల పై స్థాయి అధికారులకు పిర్యాదు చేయడం జరుగుతుంది అన్నారు. ప్రజా ప్రతినిధుల కాలం పూర్తయి నెలలు గడిచిన ప్రభుత్వ మాత్రం సర్పంచ్ ఎన్నికలుగాని నిర్వహించకపోవడంతో గ్రామాల్లో ఈ తంతు ఏర్పడుతుంది.

# పార్లమెంటు ముట్టడిలో పెద్దపెల్లి యూత్ నాయకులు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి జిల్లా) మార్చి 26 :** జాతీయ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం పార్లమెంటు ముట్టడి కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా నాయకులు పాల్గొన్నారు. యువజన కాంగ్రెస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొంకూరి అవినాష్ డిల్లీలో ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ బిజెపి పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల చేసి దేశవ్యాప్తంగా నిరుద్యోగం లేకుండా చేస్తామని హామీ ఇచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్యాయం చేశారని ఆరోపించారు. నిరుద్యోగులతో చెలగాటమాడితే సహించేది లేదని, వెంటనే కేంద్రప్రభుత్వం ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే దేశ వ్యాప్తంగా యువజన కాంగ్రెస్ ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమాల్లో పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆత్మీయ పలకరింపు



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 26 :** కమాన్ పూర్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు గడప కృష్ణమూర్తి నీ పలువురు బుధవారం పరామర్శించారు. కృష్ణమూర్తి అక్క గడప రాజేశ్వరి ఇటీవల ఆరోగ్యంతో మృతి చెందగా సుందరం ఫౌండేషన్ ప్రెసిడెంట్ బోనాల మల్లయ్య తమ ఫౌండేషన్ సభ్యులతో కలిసి గడప క్రిష్ణ మూర్తి ఇంటికి వెళ్లి వారిని ఆత్మీయంగా పలకరించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సభ్యులు కన్నూరి నగేష్, చిప్పకుర్తి అరవింద్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

**-అందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది**
**-సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 26 :** భారత రాజ్యాంగాన్ని రక్షించు కుందామని అందుకు ఏఐసీసీ పీసీసీ కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్లో ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు,, జై భీమ్,,,,, జై సమ్ విధాన్ అబియాన్,,,, కార్యక్రమం బుధవారం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ అవేద్,కాంగ్రెస్ పార్టీ ప్రోగ్రాం ఇంచార్జ్ సెస్ మాజీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి,ఏఎంసీ చైర్మన్ సాబేర బేగం, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ బాయి, ఏఎంసి వైస్ ప్రసిడెంట్ గుండాడి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ బిసి నాయకులు బండారిబాల్ రెడ్డి, నంది కిషన్‌లు పాల్గొని ప్రసంగించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 14 నెలల కాలంలో రైతులకుఏక కాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీతో పాటు ఆరుగ్యారింటీలను అమలు చేయడం జరుగుతుందన్నారు.ఇంకా ఒక్కొక్కటిగా ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చితీరుతామన్నారు, అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ అవేద్ మాట్లాడుతూ ఎఐసిసి,పిసిసి కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు అన్ని విభాగాల నాయకులు కార్యకర్తలు అంకితభావంతో గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున పండుగ వాతావరణం లో పాదయాత్రలు నిర్వహించి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి చెప్పాలని ఆయన పిలుపు నిచ్చారు.భగవద్గీత,కురాన్,బైబిల్ లాంటి రాజ్యాంగాన్ని బిజెపి కేంద్ర ప్రభుత్వం తొలగించాలనే కుట్ర పన్నుతుందని ఆయన ఆరోపించారు.కేంద్ర బిజెపి సర్కార్ తో బి ఆర్ఎస్ పార్టీ లు దొందు దొందేనన్నారు.ఈ కార్యక్రమం లో ఎ ఏం సి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి ఏఎంసి డైరెక్టర్లు పొన్నాల తిరుపతిరెడ్డి, గంట లక్ష్మి బుచ్చ గౌడ్, సూడిది రాజేందర్ , గణేష్ నాయక్, జంగ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా నాయకులు మేడిపల్లి దేవానందం, మరి శ్రీనివాస్ రెడ్డి , పందిర్ల లింగం గౌడ్ , వంగ గిరిధర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు , నాయకులు బానోత్ రాజు నాయక్ అనవేణి రవి, రఫీక్, నవీన్ నాయక్, పట్టణ మైనారిటీ అధ్యక్షులు నవాబ్, పందిర్ల సుదాకర్ గౌడ్, గుర్రపు రాములు సోషల్ మీడియా ప్రతినిధులు పేట రాజ్ కుమార్, ఇలియాజ్ బాబా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అట్ల స్వప్నను అభినందించిన అనుభవ్ 2025లో విశేష ప్రదర్శన



**చురకలు విలేఖరి, కరీంనగర్, మార్చి, 26 :** అనుభవ్ 2025 లో హెచ్.ఎస్.ఎన్.సి. యూనివర్సిటీ ముంబయిలో పేపర్ ప్రెసెంటేషన్ కరీంనగర్, మార్చి 26, 2025 రోజున ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో పీహెచ్‌డీ పరిశోధకురాలు అట్ల స్వప్న ను అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. భూపతి రజని ప్రత్యేకంగా అభినందించారు. ఫిబ్రవరి 17 మరియు 18, 2025న హైదరాబాద్ సింధ్ నేషనల్ కాలేజీయేట్ ప్రభుత్వ యూనివర్సిటీ మరియు కిషిన్చంద్ చెల్లారం కాలేజ్ సంయుక్తంగా ముంబయిలోని చర్చ్ గేట్ క్యాంపస్‌లో నిర్వహించిన అనుభవ్ 2025 అనే జాతీయ స్థాయి పరిశోధనా ఫోరమ్‌లో అట్ల స్వప్న తన పరిశోధనా పత్రాన్ని సమర్పించారు.అట్ల స్వప్న "యోగ శాస్త్రాన్ని అభివృద్ధి చేయడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర: విద్యా రంగంలో ప్రయోజనాలు మరియు సవాళ్లు" అనే అంశంపై ప్రెజెంటేషన్ ఇచ్చారు. ఆమె పరిశోధనలో సాంప్రదాయ యోగ విజ్ఞానాన్ని ఆధునిక సాంకేతికతతో ఏకం చేయడం పై దృష్టి సారించింది. ఈ పరిశోధన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, కరీంనగర్ ప్రొఫెసర్ డాక్టర్ బి. రాజని దేవి మార్గదర్శకత్వంలో అట్ల స్వప్న పరిశోధన విద్యా రంగంలో ఏ.ఐ. వినియోగం పై చూపిన అభ్యుదయ దృక్పథానికి విశేషంగా ప్రశంసలు లభించాయి. ఈ సందర్భంగా డా. జి. శ్రీనివాస్, డా. సతీష్ తదితరులు అట్ల స్వప్నను అభినందించారు. ఆమె తన పరిశోధన భవిష్యత్తులో యోగ శాస్త్రాన్ని శాస్త్రీయంగా సమర్థించడానికి మరియు కొత్త అవకాశాలను సృష్టించడానికి కీలకంగా మారనుంది.

# ఇఫ్తార్ విందులు స్నేహ బంధాన్ని పెంపొందిస్తాయి

**-మతసామరస్యా నికి ప్రతీకగా నిలుస్తాయి**
**-ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా హాజరైన నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్**



**చురకలు ప్రతినిధి, కరీంనగర్, మార్చి 26 :** ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయంది. గంగా జమున తెహజీబ్‌కు ప్రతి రూపంగా మారుతాయని నాంపల్లి ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ అన్నారు. బుధవారం ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు, ఎంఐఎం పార్టీ కరీంనగర్ ఆధ్వర్యంలో కాశ్మీర్ గడ్డ ఐబీఏ గార్డెన్ లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ కు, ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ఎంఐఎం మాజీ కార్పొరేటర్లు, డివిజన్ నాయకులు అలుగునూర్ బ్రిడ్జి వద్ద ఘన స్వాగతం పలికారు, ఉపవాస దీక్షలు పాటించే ముస్లిం సోదరులకు ఖర్జుర వండ్లు, డ్రైఫ్రూట్స్ ఏర్పాటు చేసి రోజును విరమింపజేశారు. ఈసందర్భంగా మాజిద్ హుస్సేన్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు స్నేహబంధాన్ని పెంపొంది స్తాయని, హిందూ ముస్లిం ఐక్యతకు మారుపేరుగా నిలుస్తాయన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో అల్లాహ్ మెప్పు కోసం నెల రోజుల పాటు కఠోర మైన ఉపవాస దీక్షలు పాటించి, నెల రోజులు ఖురాన్ పారాయణం, తరావీహ్ నమాజ్ క్రమం తప్పకుండా ఆచరించి పుణ్య ఫలాలు పొందడం గొప్ప ధార్మిక సంకల్పమని కొనియాడారు. సనిషి జీవితంలో సంపాదన, డబ్బు కంటే ఆధ్యాత్మిక చింతనే ముఖ్యమన్నారు. ఏడాదిలో 11 నెలలు తమ కోసం, ఒక నెల రమాజన్ మాసం మొత్తం అల్లాహ్ కోసం కేటాయించి, చిన్న తప్పు చేయకుండా, చెడుకు దూరంగా ఉండి పవిత్రమైన ఉపవాస దీక్షలు పాటించడం అంటే ఏకేశ్వరుడైన అల్లాహ్ కరుణా కటాక్షములు పొందడమేనన్నారు. అనంతరం ఇస్తార్ విందుకు హాజరైన ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ కు పూలమాలలు, శాలువాతో ఇస్లామీయ సంప్రదాయ బద్ధంగా ఎంఐఎం నాయకులు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ దావాతే ఇఫ్తార్ విందుకు ఉమ్మడి జిల్లా నుంచి సుమారు 4వేల మందికి పైగా హాజరై విజయవంతం చేశారు. హాఫిజ్ యూసుఫ్ సమాజ్ ముగ్రిబ్ నదివించగా, మౌలానా అలీముద్దీన్ నిజామి, మౌలానా ఘుఫ్రాన్ దుఆ చేశారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, పార్టీ నగర ప్రధాన కార్యదర్శి బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీలు సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రీ, ఖమరుద్దీన్, ఆతిన, కోశాధికారి ఇబ్రహీం, మాజీ కార్పొరేటర్లు అఖిల్ ఫిరోజ్, అలిబాబా, అజర్ దబీర్, ఉమ్మడి జిల్లా ఎంఐఎం నాయకులు, నగర ఎంఐఎం డివిజన్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, ఎంఐఎం అభిమానులు పాల్గొన్నారు. పోలీసులు బందోబస్తును పర్యవేక్షించారు.

# ప్రజలంతా సేంద్రియ ఆహారాన్ని అలవాటు చేసుకోవాలి

**-కొత్తపల్లిలో రైతు వారదిని ప్రారంభించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**



**చురకలు విలేఖరి,కొత్తపల్లి, మార్చి, 26 :** సేంద్రియ ఎరువులతో పండించిన పంటలు ఆరోగ్యంతో పాటు పోషకాలను అందిస్తాయని కాంగ్రెస్ నాయకులు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కొత్తపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన రైతు వారది కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.దేశ విదేశాల్లోని ప్రజలందరూ ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కోరుకుంటున్నారని చెప్పారు. సేంద్రియ ఎరువుల ద్వారా పండించిన పలు పంటలను వినియోగించాలని సూచించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సైతం సేంద్రియ ఆహారానికి ప్రత్యేక నిధులు కేటాయిస్తూ... సేంద్రియ ఆహారం పట్ల విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయని చెప్పారు. సేంద్రీయ ఎరువులను పండించే రైతుల్లో విశ్వాసం నింపుతున్నారని చెప్పారు. ప్రజలందరూ సేంద్రియ ఆహారాన్ని అలవాటుగా చేసుకోవాలన్నారు. ముఖ్యంగా మిల్లెట్స్ చాలా క్రేజ్ ఉందని ఈ మిల్లెట్స్ ద్వారా చాలామందికి రోగ నిరోధక శక్తి పెంపొందించడమే కాకుండా ఆయుష్షును సైతం ప్రభావితం చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్టాల్ నిర్వాహకులు మధు, ప్రముఖ సామాజిక కార్యకర్త నాగి శేఖర్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది పర్వదినానికి కేకే మహేందర్ రెడ్డికి ఆహ్వానం



**చురకలు ప్రతినిది ఎల్లారెడ్డి పేట మార్చి 26 :** ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామంలోని ఓమౌజయాః ఆశ్రమంలో ఉగాది పర్వదిన మహోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున నిర్వహించ తలపెట్టిన ఉత్సవాలకు రావాలని సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కి ఆహ్వానపత్రికను ఓమౌజయా నిర్వాహకులు బుధవారం అందజేశారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి తో పాటు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య,కు జిల్లా వైస్ ప్రెసిడెంట్ షేక్ గౌస్ బాయి కి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పొన్నాల తిరుపతిరెడ్డి, కి నాయకులు బండారి బాల్రెడ్డి , అంజిరెడ్డి లకు మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫిక్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు నవాబ్ కు, శ్రీనివాస్ గౌడ్ తదితరులకు అందజేశారు.

# ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ**
**-సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి,) మార్చి 26 :** ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ దిశగా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సంబంధిత అధికారులకు సూచించారు.బుధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఎండల తీవ్రత దృష్ట్యా చేసుకోవాల్సిన చర్యలు, సీజనల్ వ్యాధులు నియంత్రణ ప్రణాళికపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ, రాష్ట్రం లోనే అత్యధికంగా ఉష్ణోగ్రతల నమోదు జిల్లాలలో పెద్దపల్లి మూడవ స్థానంలో ఉందని , ప్రజలు వడ గాల్పుల బారిన పడకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు.ఎండ తీవ్రత వల్ల శరీరంలో నేటి శాతం తక్కువైతే ప్రజలకు వడ దెబ్బ తగిలే అవకాశం అధికంగా ఉంటుందని, మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకుండా ఉండడం ఉత్తమమని అదనపు కలెక్టర్ తెలిపారు. జాతీయ ఉపాధి హామీ పనుల పని వేళలు మార్చాలని అన్నారు.ఆశా కార్యకర్తల నుంచి జిల్లా అధికారుల వరకు ప్రతి ఒక్కరి వద్ద అవసరమైన మేర ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. జిల్లాలో జరిగే వివిధ పంట కొనుగోలు నేపథ్యంలో రైతులకు, హమాలీ కూలీలకు, అక్కడి సిబ్బందికి వడదెబ్బ తగలకుండా ఏర్పాట్లు ఉండాలని, అవసరమైన టెంట్, త్రాగు నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు.నీటి పారుదల శాఖ, పంచాయతీ, వివిధ శాఖల కింద జరిగే పనులు దగ్గర కార్మికులకు వడదెబ్బ తగలకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని అన్నారు. జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో చల్లి వేంద్రం ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు.వేసవి కాలంలో వడగాల్పుల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.వడ గాల్పుల వల్ల వచ్చే ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల ను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. వేసవి కాలంలో ప్రతి రోజు నీరు త్రాగడం, గొడుగు తీసుకుని బయటికి రావడం, వేడి గాల్పులు వచ్చే సమయంలో ఇంట్లో ఉండటం వంటి వివిధ అంశాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు.రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు అధికంగా ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో తీసుకోవాలని అదనపు సూచించారు. గతంలో అధికంగా ఫీవర్ కేసులు నమోదైన ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. నీరు నిల్వ ఉండకుండా గుంతలు పూడ్చి వేత కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. దోమలు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని, ప్రతి ఇంటిలో పాత కూలర్లు టైర్ల లో నీటి నిల్వలను తీసి వేయాలని అన్నారు. గ్రామాలలో రెగ్యులర్ ఫాగ్గింగ్ నిర్వహించేలా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలి

**-కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**-ప్రభుత్వ భూములలో ఆక్రమణల తొలగింపుకు కట్టుదిట్టమైన చర్యలు**
**-పురపాలక భవన పనులు నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలి**
**-మంథని, ముత్తారం,కాల్వ శ్రీరాంపూర్ మండలాలలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**



**చురకలు ప్రతినిధి( కమాన్ పూర్) మంథని,ముత్తారం , కాల్వ శ్రీరాంపూర్ మార్చి 26 :** రెవెన్యూ విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని, ముత్తారం,కాల్వ శ్రీరాంపూర్ మండలాలలో విస్తృతంగా పర్యటించారు.మంథని మండలం లోని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం, నిర్మాణం అవుతున్న నూతన పురపాలక భవన పనులను, ముత్తారం మండలం ధర్యాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలను, వసతి గృహం, అక్కడ ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు.మందని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం లో అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్షిస్తూ,జాతీయ రహదారి 163 జీ క్రింద ముత్తారం మండలం లక్కారం గ్రామంలో సేకరించిన భూములలో ఉన్న నిర్మాణాలకు సంబంధించిన నగదు నిర్వాసితులకు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.బోరు బావులు, చెట్లు, ఇతర నిర్మాణాలకు పరిహార నిధులు ప్రతిపాదనలను సంబంధిత అధికారులు వెంటనే జాతీయ రహదారుల ప్రాజెక్టు డైరెక్టర్ కు పంపి త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. డివిజన్ పరిధిలో భూ శుద్దీకరణ సమయంలో జరిగిన తప్పుల సరి చేసే ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు.నీటిపారుదల శాఖ అధికారులు సర్వే రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చెరువుల ఎఫ్టిఎల్ బఫర్ జోన్ పరిధి నిర్ధారించాలని కలెక్టర్ ఆదేశించారు.చెరువు భూముల లో ఆక్రమణలు ఎక్కడైనా జరిగితే వెంటనే రికవరీ చేయాలని అన్నారు. ప్రభుత్వ భూముల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూములకు వెంటనే ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.మంథని పట్టణం లో నిర్మాణం అవుతున్న నూతన పుర పాలక భవనం పనులు నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయా నికి వచ్చే రోడ్డు అభివృద్ధి పనులను చేపట్టాలని, రోడ్డుకు ఇరు వైపులా గ్రీనరీ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ధర్యాపూర్ ఆదర్శ పాఠశాల వసతి గృహాన్ని కలెక్టర్ సందర్శించి పిల్లల డార్మెంటరీ, భోజనశాల, వంటగది పరిశీలించారు పిల్లలకు అందుతున్న భోజనం వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆదర్శ పాఠశాలలో ఏర్పాటుచేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ముత్తారం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ భూ సేకరణ పెండింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, ఆన్లైన్ దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కాల్వ శ్రీరాంపూర్ మండల హెడ్ క్వార్టర్ లో ఉన్న ప్రభుత్వ భూములను సందర్శించారు, ప్రభుత్వ భూములు ఎక్కడైనా కబ్జాకు గురైతే వెంటనే విడిపించాలని, కబ్జాదారుల చెర నుంచి భూమి తొలగించి ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకునే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తహసిల్దార్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, మంథని తహసిల్దార్ గిరి, ముత్తారం ఎంపీడీవో సురేష్, ఎంపీఓ గోవర్ధన్, కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జగదీశ్వర్ రావు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## జానపద గేయం చిత్రీకరణ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 26 :** కోల్బెల్టు ప్రాంతమైన గోదావరిఖనిలో జానపద గేయ పాటను బుధవారం చిత్రీకరించారు. ఎస్ ఎన్ టీవీ ఫోల్క్ ఛానల్ వారి ఆధ్వర్యంలో ప్రముఖ బ్యాండ్స్ మాస్టర్ పులిపాక దేవా మరియు సంధ్యారాణి లపై షూటింగ్ ప్రారంభించారు. ఈ జానపద పాటకు నిర్మాత మరియు దర్శకత్వం రేచవేని సదన్ యాదవ్ వహించనున్నాడు. ఈ ప్రారంభోత్సవానికి ప్రముఖ నాయకుడు నేషనల్ కాంగ్రెస్ సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ హాజరయ్యారు ముహూర్తపు షాట్ చిత్రీకరించారు. అలాగే గౌతమి నగర్ అధ్యక్షుడు గుంపుల బాలరాజు కార్యదర్శి ఎల్కే మూర్తి కోశాధికారి కే విజయ్ భూపెల్లి సుఖాంత్ మురళీధర్ శర్మ హాజరయ్యారు. మరొక రెండు రోజుల్లో పాట పూర్తి చేసుకుని యూట్యూబ్ లో ప్రసారం చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 26 :** నిర్లక్ష్యంతో డ్రైవింగ్ చేసి పెంపుడు కుక్క మృతి కి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు అయిన సంఘటన ఎల్లారెడ్డిపేట మండలం వెంకటపురం గ్రామంలో బుదవారం జరిగింది . ఎస్సై రమాకాంత్ తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన కంకణాల బాలలింగం తన పెంపుడు కుక్క బుధవారం రోడ్డుపై ఉండగా అదే గ్రామానికి చెందిన ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ మామిండ్ల వెంకటేష్ అతి వేగంగా నడుపుకుంటూ గుద్దడం తో అక్కడికక్కడే చనిపోయింది.దీంతో కుక్క యజమాని పిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

## ఆదివాసీ హక్కుల పరిరక్షణకు పోరాట వేదిక ఏర్పాటు




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 26 :** ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదికను ఏర్పాటు చేశారు.బుధవారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో రైతు సంఘం రాష్ట్ర నాయకులు ముడిమడుగుల మల్లన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ ప్రజా సంఘాలు,అస్థిత్వ సంఘాలు,రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొని వేదిక కన్వీనర్లుగా ముడిమడుగుల మల్లన్న,మర్రి వెంకట స్వామి,తాళ్లపల్లి లక్ష్మణ్,వెంకట మల్లయ్య,రాజమల్లయ్య,రామిళ్ల బాపు,జిన్నాం ప్రసాద్,లెనిన్, బాలసాని రాజయ్య,దండు అంజన్న,బాపన్న, సతీష్,కొయ్యడ సృజన్,గుమ్మడి కొమురయ్య,శ్రీపతి రాజగోపాల్,టి.రత్నకుమార్,కె.విశ్వనాథ్ లను ఎన్నుకున్నారు .ఈ సందర్భంగా ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్,పౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్క నారాయణ రావు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అటవీ సంపదను కట్టబెట్టే ప్రయత్నం చేస్తోంద ని,దీనివల్ల ఆదివాసీలపై దాడులు, హత్యలు,అత్యాచారాలు పెరుగుతున్నాయని వారు ఆరోపించారు.ఏప్రిల్ 20న కరీంనగర్‌లో బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు జూపాక శ్రీనివాస్, గుమ్మడి వెంకన్న,పొన్నం రాజమల్లన్న,బొడ్డుపల్లి రవి,పులిపాక రవీందర్,వెల్తురు సదానందం,నారా వినోద్,రెడ్డిరాజుల సంపత్,తదితరులు పాల్గొన్నారు.

# వేయి రాత్రులతో సమానం

◆నేడు షబ్-ఎ-ఖాదర్ రాత్రి

◆ముస్తాబైన మజీద్‌లు

**జబ్బార్ ఖాన్,కమాన్ పూర్, పెద్దపల్లి జిల్లా :** వేయి రాత్రుల తో సమానం షబ్-ఎ-ఖాదర్ రాత్రి అని ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ చెబుతుంది. కాగా గురువారం ముస్లిం సోదరులు శబ్- ఏ -ఖాదర్ నిర్వహించుకుం టారు.రంజాన్ నెల 26 వ తేదీ రాత్రి ముస్లింల పవిత్ర గ్రంథం అయిన ఖురాన్ దిగివచ్చిన రోజుగా భావించి రాత్రంతా ముస్లిం సోదరులు ఆయా మజీదులలో జాగారం నిర్వహిస్తారు. దీన్ని షబ్-ఎ-ఖాదర్, లేదా లైలతుల్-ఖాదర్ అని కూడా పిలుస్తారు, ఖురాన్ వచనాలు మొదట ప్రవక్త ముహమ్మద్ (స) కు అవతరించిన రోజును గుర్తు చేస్తుంది. ఇది ఇస్లామిక్ విశ్వాసం యొక్క పవిత్రమైన రాత్రులలో ఒకటిగా పరిగణించబడుతుంది.ఈ రోజును స్మరించుకోవడానికి, ముస్లింలు రాత్రంతా ఖురాన్ లోని శ్లోకాలను పఠిస్తారు. అయితే ఈ రాత్రి సర్వశక్తి మంతుడి ఆశీర్వాదాలు పుష్కలంగా ఉంటాయి. ఈ రాత్రి అల్లాహ్ కు ప్రత్యేక ప్రార్థనలు లేదా "దువా" కూడా చేస్తారు.ముస్లింలను ధర్మం మరియు విశ్వాసం యొక్క మార్గంలో అనుసరిం చడానికి ప్రేరేపించడానికి మత పండితులు మరియు బోధకులు ఖురాన్, దాని శ్లోకాలు, అలాగే ప్రవక్త జీవితంపై చర్చలు నిర్వహిస్తారు.షబ్ ఎ ఖదర్ లేదా లైలతుల్ ఖదర్ : (అరబ్బీ ) – షబ్ లేదా లైల్ అనునవి అరబ్బీ పదజాలం, దీని అర్థం రాత్రి, ఖదర్ అనగా శక్తి, విలువ, లేదా ప్రతిఫలం. వెరసి, శక్తి, విలువలు గల రాత్రి, ప్రతిఫలాల రాత్రి. ఈ రాత్రిని రంజాన్ నెలలోని 26 వ తేదీన ' షబ్-ఎ-ఖద్ర్ ' గా లేదా లైలతుల్ ఖదర్‌గా జరుపు కుంటారు. దివ్యఖురాన్ ఈ రోజుననే అవతరించిందని భావించే ముస్లిం సోదరులు ఆ రోజు రాత్రి జాగరణ చేసి ప్రార్థనలు చేస్తూ గడుపుతారు. ఆ రాత్రి భక్తితో కఠోరదీక్షతో ప్రార్థనలు చేసేవారికి 83 సంవత్సరాల పాటు ప్రార్థనలు చేసిన ఫలం దక్కుతుందనే నమ్మకం ఉంది. ఆ రాత్రి చేసే ప్రార్థనల వల్ల సర్వపాపాలు తొలగి పోతాయని భావిస్తారు. షబ్-ఎ-ఖాదర్, లేదా లైలతుల్-ఖాదర్ అని కూడా పిలుస్తారు.ముస్లింలను ధర్మం మరియు విశ్వాసం యొక్క మార్గంలో అనుసరిం చడానికి ప్రేరేపించడానికి మత పండి తులు మరియు బోధకులు ఖురాన్, దాని శ్లోకాలు, అలాగే ప్రవక్త జీవితంపై చర్చలు నిర్వహిస్తారు.

**షబ్-ఎ-ఖాదర్ యొక్క ప్రాముఖ్యత మరియు వాస్తవికత**

షబ్-ఎ-ఖదర్ యొక్క ప్రాముఖ్యత దాని అమూర్త ఆధ్యాత్మిక అర్థానికి మించి ఉంది. ముస్లింలకు, ఈ రాత్రి వెయ్యి నెలల కంటే ఎక్కువ పవిత్రతను కలిగి ఉందిబీ ఈ రాత్రి అల్లాహ్ ఆరాధన వెయ్యి నెలలు ఆయనను ఆరాధించడం కంటే పవిత్రమైనదని నమ్మకం.షబ్-ఎ-ఖదర్ యొక్క ప్రాముఖ్యత ముస్లింలు రాత్రిపూట ఆచరించే ఆచారాలు మరియు వాటిని పాటించడంలో ఉంది. చాలామంది రాత్రంతా ప్రార్థనలు చేస్తూ, ఖురాన్ పఠిస్తూ గడుపుతారు. కొందరు పేదలకు ఆహారం ఇవ్వడం మరియు పేదలకు సహాయం చేయడం వంటి దాతృత్వాలు కూడా చేస్తారు.షబ్-ఎ-ఖదర్ యొక్క వాస్తవికత ఏమిటంటే ఇది ఇస్లామిక్ విశ్వాసం మరియు సంప్రదాయానికి చాలా సంబంధిం



చినదిబీ ఇది ముస్లిం క్యాలెండర్లో అత్యంత ముఖ్యమైన మరియు దీవించబడిన రాత్రులలో ఒకటి.ఖురాన్ విశ్వాసాల ప్రకారం, ఖద్ర్ రాత్రి ప్రత్యేకమైనది మరియు అల్లాహ్ క్షమాపణ కోరేవారికి మరియు ఆయన మార్గదర్శకత్వాన్ని అర్థించేవారికి ఆయన నుండి ఆశీర్వాదాలు లభిస్తాయని వాగ్దానం చేయబడింది., లేదా లైలతుల్-ఖాదర్ అని కూడా పిలుస్తారు, ఖురాన్ వచనాలు మొదట ప్రవక్త ముహమ్మద్ (స) కు అవతరించిన రోజును గుర్తుచేస్తుంది. ఇది ఇస్లామిక్ విశ్వాసం యొక్క పవిత్రమైన రాత్రులలో ఒకటిగా పరిగణించబడుతుంది ఉంటాయి. ఈ రాత్రి అల్లాహ్ కు ప్రత్యేక ప్రార్థనలు లేదా "దువా" కూడా చేస్తారు. ముస్లింలను ధర్మం మరియు విశ్వాసం యొక్క మార్గంలో అనుసరించడానికి ప్రేరేపించడానికి మత పండితులు మరియు బోధకులు ఖురాన్, దాని శ్లోకాలు, అలాగే ప్రవక్త జీవితంపై చర్చలు నిర్వహిస్తారు.



## ఘనంగా బునీల సహిత

# చెన్నకేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 26 :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మురుమూరు గ్రామంలోని బూనీల సహిత చెన్నకేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వేద బ్రాహ్మణులు ఆలయ పూజారి కమ్మల సత్యనారాయణ శర్మ మాట్లాడుతూ బుణీల సహిత చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవం మూడు రోజులుగా జరుపుకోవడం జరిగిందని దీనిలో భాగంగానే చివరి రోజు బునీల సహిత చెన్నకేశవ స్వామి కళ్యాణ



మహోత్సవం వేద పండితుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించి గ్రామంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండేలా ఆ చెన్నకేశవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని వేద బ్రాహ్మణులు ఆలయ పూజారి కమ్మల సత్యనారాయణ శర్మ తెలిపారు. అలాగే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంతర్గం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్ హాజరై దేవుని పూజలు పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో వేద బ్రాహ్మణులు సత్యనారాయణ శర్మ, చంద్రమౌళి శర్మ, పనిదర్ శర్మ, అరుణ్ శర్మ హరీష్ శర్మ, గడియారం మనోజ్ కుమార్ శర్మ, నటరాజ్ శర్మ ,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిభిరం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్, మార్చి 26 :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఆపఫిల్ కిడ్స్ పాఠశాలలో బుధవారం గోదావరిఖని పట్టణంలో గల ఉమా శంకర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు డాక్టర్ మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కంటి వైద్య శిభిరంలో దాదాపుగా 100 మందికి పైగా కంటి పరీక్షలు చేయించుకున్నారు. తమ పాఠశాల ఆవరణలో ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించినందుకు వైద్య బృందానికి పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకట్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఇటుక బట్టీల నిర్వహణలో నిబంధనలు పాటించాలి

**-పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి, )మార్చి 26 :** ఇటుక బట్టీల నిర్వహణలో నిబంధనలు పూజా తప్పకుండా పాటించాలని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య అన్నారు.బుధవారం పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య పెద్దపల్లి పట్టణంలోని అమర్ చంద్ కళ్యాణ మండపంలో ఇట్టుక బట్టిల ఓనర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు ఇటుక బట్టీల ఓనర్లతో సంబంధిత శాఖ అధికారులు అవగాహన సమావేశాన్ని నిర్వహించి ప్రభుత్వ నిబంధనలు, ఉత్తర్వులు, ఇటుక బట్టీల నిర్వహణలో పాటించాల్సిన విధి విధానాలపై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. పెద్దపల్లి డివిజన్ లో ఉన్న ఇటుక బట్టీల ఓనర్లు ప్రభుత్వ నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, జిల్లా పరిశ్రమల అధికారి , మైనింగ్ శాఖ ఉప సంచాలకులు, లేబర్ అధికారి, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

